ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

# జానపద కళలు - వీధి నాటకం

**డా. పొనుగోటి రవికుమార్**

తెలుగు విభాగాధిపతి,అసోసియేట్ ప్రొఫెసర్,యస్.ఆర్ & బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (A++),ఖమ్మం.

వీధినాటకం తెలుగు జానపద కళారూపాలలో అత్యంత ప్రాచీనమైన మరియు ప్రజాదరణ పొందిన నాటక ప్రక్రియ. ఇది గ్రామీణ జీవన విధానం, జానపద సంస్కృతి, పురాణ ఇతివృత్తాలు మరియు సామాజిక విలువలను ప్రజలకు చేరవేసే శక్తివంతమైన మాధ్యమంగా నిలిచింది. యక్షగాన సంప్రదాయం ప్రభావంతో రూపుదిద్దుకున్న వీధినాటకాలు సంగీతం, నృత్యం, అభినయం, హాస్యం మరియు భక్తి అంశాల సమ్మేళనంగా ప్రదర్శించబడతాయి. వీధులనే రంగస్థలాలుగా ఉపయోగించుకొని ప్రజలకు చేరువగా ప్రదర్శించడం వీటి ప్రత్యేకత. హాస్యగాడు, సూత్రధారి వంటి పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకొని కథను సజీవంగా ముందుకు నడిపిస్తాయి. వీధినాటకాలలో వేషధారణ, అలంకరణ, జానపద భాష మరియు సంగీత విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ కళారూపం ద్వారా ప్రజలకు వినోదంతో పాటు నీతి, భక్తి మరియు సామాజిక సందేశాలు అందించబడేవి. ఆధునిక వినోద మాధ్యమాల ప్రభావంతో ఈ కళారూపం క్రమంగా మరుగున పడుతున్నప్పటికీ, తెలుగు జానపద వారసత్వంలో దీనికి విశిష్ట స్థానం ఉంది. వీధినాటక సంప్రదాయాన్ని సంరక్షించి భావితరాలకు అందించడం మనందరి బాధ్యత.

**కీలక పదాలు:**వీధినాటకం,జానపద కళలు,యక్షగానం,హాస్యగాడు,జానపద సంస్కృతి

ప్రాచీన కాలం నుండి ప్రదర్శించబడుతున్న జానపద కళారూపాల్లో వీధినాటకం ఒకటి. సాంప్రదాయ బద్ధంగా శిష్ట సాహిత్య అనుకరణతో జానపదుల భాషను ఉపయోగిస్తూ ఇతిహాసాల్లోని కథలను ఇతివృత్తాలుగా నాటకాలు వేస్తారు. జానపద కళల్లో వీధి నాటకాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. దీనిని కొద్ది ప్రాదేశిక మార్పుల తోటి దీనిని  చెంచు నాటకం అని బయలాట అని అంటారు. కర్ణాటక కోలార్ జిల్లాలలో కేళిక అంటారు. పాల్కురికి సోమనాథుడు చెప్పిన కేళిక పదం దీనిని సూచించేది అయి ఉండవచ్చు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**వీధి నాటక పరిచయం**: గ్రామాల్లో వీధికి ఎంతో ప్రాధాన్యత ఉంది. పూర్వం వీధిబడి, రచ్చబండ, పురాణ శ్రవణం అనేవి వీధిలోనే జరిగేవి. ఏ విషయమైనా వీధికి ఎక్కిందంటే అది జనంలోకి వెళ్ళినట్లే. ఒక మాటలో చెప్పాలంటే వీధుల్లో ప్రదర్శించే కళారూపం వీధి నాటకం. గ్రామం, నగరంలో ఏదైనా పదిమంది నడిచే దారే వీధి. రెండు దారుల కలయిక కూడలి. ఈ కూడలిలో నాటక ప్రదర్శనలు జరుగుతుంటాయి. కనుక దీన్ని వీధి నాటకం అంటారని 'దక్షిణాదిత్య జానపద దృశ్య కళారూపాలు' అనే గ్రంథంలో నాగయ్య గారు తెలియజేశారు.

రాజాస్థానాలకే పరిమితమైన నాటకాలు సామాన్య జనులకు అందుబాటులో లేవు. జానపదులు యక్షగానాల కథలను తీసుకొని వారి భాషకు అనుగుణంగా మార్చుకొని నాటక ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ విధంగా ప్రజల వినోదం కోసం ఏర్పడిన ప్రజా నాటకాలే వీధి నాటకాలు. వీధి నాటకాలను వీధిభాగవతాలు అని కూడా పిలుస్తారు. భాగవతాలు అంటే భారత, భాగవత,రామాయణంలోని ఇతివృత్తాలను తీసుకొని భరతుని నాట్యశాస్త్ర సాంప్రదాయాలను అనుసరించి ప్రదర్శించుట వలన వీటిని భాగవతాలని ప్రదర్శించే వారిని భాగవతులను పిలుస్తారు. ఈ నాటకాలను కొద్ది మార్పులతో యానాదులు స్వచ్ఛమైన జానపద భాషలో ప్రదర్శిస్తారని వెన్నెలకంటి రాఘవయ్య తన 'యానాది' పుస్తకంలో తెలియజేశారు.

**వీధి నాటకం పుట్టుక**: ప్రాచీన కళారూపాల్లో వీధి నాటకం ఒకటి. దీనికంటే ముందు యక్షగానం అత్యంత ప్రాచీనమైనది. ప్రాచీన కాలం నుండి ప్రజాభిమానాన్ని పొందిన నాటకాల్లో దేశీ నాటక సాంప్రదాయం ముఖ్యమైనది. దీనిలో యక్షగానం ఒకటి. శివకవులు తమ మత వ్యాప్తి కోసం రూపకాలను రాసి వాటిని వ్యాప్తి చేశారు. వీధి నాటకం పుట్టుక కాకతీయుల కాలంలో ఒక నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకున్నట్లు వల్లభరాయుని 'క్రీడాభిరామం' వల్ల తెలుస్తుంది. తెలుగువారి దేశీ నాటక సాంప్రదాయానికి అనుగుణంగా వీధి నాటక ప్రారంభానికి నాంది క్రీడాభిరామం. తెలుగులో మొట్టమొదటి వీధినాటకం. ప్రతాపరుద్రుని ఉంపుడుగెత్తే మాంచల్దేవి గౌరవార్థం సంస్కృతంలో రావి త్రిపురాంతకుడు 'ప్రేమాభిరామం' అనే వీధి నాటకాన్ని 14వ శతాబ్దిలో రాసినట్లు తెలుస్తుంది. ఈ నాటకం ఓరుగల్లులో అత్యంత రమ్యంగా 'మోపూరి తిరణాల'లో ప్రదర్శించినట్లు తెలియుచున్నది.

17వ శతాబ్ది ఉత్తరార్థంలో ఆధునిక నాటకరంగ భావాలు యక్షగానంపై విపరీతమైన ప్రభావం చూపాయి. అందువల్ల యక్షగానం సన్నగిల్లింది. ఈ పరిణామదశలో వీధినాటకం యక్షగాన అనుకరణగా

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

విశేషంగా రాణించింది. విజయరాఘువుని ఆస్థానంలో విశేషమైన ఆదరణ లభించింది. వీధినాటకం పైఖరిలో మార్పు చెంది జానపద కళాకారులను ఆకర్షించింది. ప్రజాదరణ పొందింది. యక్షగాన కళాకారులైన జక్కుల వారితో పూర్తి సంబంధాన్ని తెంచుకుంది. నాయకరాజుల కాలంలో రెండు ప్రత్యేక ప్రక్రియలుగా విభజన చెందింది. వీధినాటకాలకు చారిత్రక నేపథ్యం కూడ ఉన్నట్లు హాలుని 'గాథ సప్తశతి' వలన తెలియచున్నది. సప్తమి, ఏకాదశి, పౌర్ణమి రోజుల్లో ప్రదర్శిస్తారు. కానీ ఏ రోజైన ప్రదర్శించుకోవచ్చు.

**వీధినాటక రంగస్థలం - అలంకరణ**: వీధినాటక రంగస్థలం చాలా సరళమైన అలంకరణలతో కూడి ఉంటుంది. ముందువైపు రెండు వెదురు బొంగులతో వెనక రెండు వెదురు బొంగులతో నాటక సమాజంలోని సభ్యులు, గ్రామస్తుల సహకారంతో ప్రదర్శనకు అనువైన రీతిలో రంగస్థలం నిర్మిస్తారు. రంగస్థలం వేపాకులు లేదా మామిడి ఆకుల తోరణాలతో అలంకరిస్తారు. గ్రామస్తులు సహకారం లభించని ఊర్లో ఒక దుప్పటిని ఇద్దరు వ్యక్తులు తెరలాగా పట్టుకొని ఆ తెరలను పందిరికి ముందుకట్టి సందర్భానుసారంగా పైకి కిందికి లాగుతూ ప్రదర్శిస్తారు. వీళ్ళు ఎక్కువగా నృత్యం చేస్తూ నటిస్తారు. వారి నృత్యానికి స్టేజీలు అంతగా ఉపకరించవు. అందుకే నేల మీదే తాము తయారు చేసుకున్న రంగస్థలం ఆడతారు.

ఈ తెరలపై వివిధ రకాలైన బొమ్మలు కొండలు, మేడలు, రాజదర్బారులు, ద్వారములు ఉంటాయి. అయితే ముందు తెరలపై మాత్రం రాముడు, సీత, ఆంజనేయస్వామి మొదలగు దేవతమూర్తులు బొమ్మలుంటాయి. పందిరికి మూడు వైపులా అందరికీ కనబడేటట్లు పరదాలు కడతారు. రాత్రిపూటే నాటకం ఆడతారు. కాబట్టి వెలుతురు కోసం నాలుగు లేదా ఐదు కర్రలకు గుడ్డపీలికలు చుట్టి దానిని ఆముదంలో ముంచి నాలుగు వైపులా వెలిగిస్తారు. రాజు రాణి పాత్రల ప్రవేశమప్పుడు ఎక్కువ ఆముదం పోస్తారు. అప్పుడు అవి దేదీప్యమానంగా వెలుగుతుంటాయి. ఆ వెలుగులో నటినటుల అలంకరణ ఎంతో శోభాయమానం ఉంటుంది. ఆ సొగసులు చూడడానికి జానపదులు ఉత్సాహం చూపేవారని చెప్పవచ్చు. సంగీత కళకారులు రంగస్థలం దగ్గర వివిధ వాయిద్యాలతో ఆసీనులై ఉంటారు. ఈ విధంగా వీధినాటకాలన్నిటికీ ఒకే విధమైన రంగస్థలం ఉంటుంది. కానీ భక్త ప్రహ్లాద, లంకాదహనం, భక్త సిరియాళ, శకుంతల పరిణయం, సైంధవ పరాభవం వంటి నాటకాలలో కొన్ని మార్పులతో రంగస్థలం అలంకరణలో కనిపిస్తాయి.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**అలంకరణ వేషధారణ**: వీధినాటకంలోని ఇతివృత్తాలు పురాణేతిహాసములైన భారత, భాగవత, రామాయణాల నుండి కథలను తీసుకుంటారు. కాబట్టి వీరి అలంకరణ అంతా రాజులకు రాణులకు సంబంధించిన విధంగానే ఉంటుంది. కళాకారులు వారికి అవసరమైన రంగులు వారే తయారు చేసుకునేవారు. దీపపుమసిని ఆముదంతో కలిపి నల్లటిరంగు తయారు చేసుకోనేవారు. వీటిని 'మణిశిల' లేదా 'బొగ్గు పొడి' అంటారు. వీటిని అలంకరణలో ఉపయోగిస్తూ చెట్లఆకుల పసరుతో రంగులు తయారు చేసేవారు. కొన్ని సందర్భాల్లో నటులకు గాలి తగలక వారు ధరించిన దుస్తులను తీసివేసి ఒంటినిండా తెల్లటి పౌడరు నీటిలో కలిపి రాసుకొని దండలు వేసుకొని నడుముకు మెరిసే గుడ్డలు కట్టుకొని ప్రదర్శన చేసేవారు. వీరు తమ అలంకరణ కొరకు రంగస్థలం వెనక లేదా దగ్గరగా ఉన్న ఇండ్లలోను అలంకరణ చేసుకుంటారు. ఈ నాటకాలలో స్త్రీ పాత్రలు పురుషులే ధరిస్తారు. కాబట్టి అలంకరణ విషయంలో తగు శ్రద్ధ తీసుకొని ఎక్కువ సమయం అలంకరణకై కేటాయిస్తారు.

ఆ రోజుల్లో డ్రామా కంపెనీలు లేవు. కనుక తమకు అవసరమైన దుస్తులు ఇతర సామాగ్రిని వారే తయారు చేసుకునేవారు. తళుకు తళుకుమనిపించే తళుకుబిళ్ళలతో మెరుస్తున్న దుస్తులు, భుజకీర్తులు, కంఠాభరణాలు, దండలు మొదలైనవి ధరించి ప్రేక్షకులను ఆకర్షించేవారు. కళాకారులు తలవెంట్రుకలు బాగా పెంచేవారు. స్త్రీ పాత్రధారులు తగదగ మెరిసే చీరలు, ఆభరణాలు ప్రత్యేకంగా ధరించేవారు. గ్రామంలోని స్త్రీల చీరలు తీసుకొని ప్రదర్శన అనంతరం ఇచ్చేవారు. స్త్రీల పాత్రల వేషధారణ, అలంకరణ దాదాపుగా ఒకే విధంగా ఉంటుంది. వీధిభాగవతాలకి ఇతర నాటక బృందాల వేషధారణకు చాలా తేడా ఉంటుంది. వీధినాటకంలో ఉపయోగించే వస్తువులు, ఆభరణాలు బాద్దతో తయారుచేసి రంగు కాగితాలు అంటించి, విల్లంబులు, గధా, ఏకదండం, మండలం, రుద్రాక్షలు, పూసల దండలు, ఇత్తడి కిరీటాలు చేతికి మణి బంధాలు, తళతళ మెరిసే బెల్టు మొదలైనవి వేషధారణ, అలంకరణలో ఉపయోగిస్తారు. స్త్రీపాత్రలను ధరించే పురుషులు కొన్ని సందర్భాలలో ప్రత్యేక ఏర్పాటులతో బ్యాటరీలు ఉపయోగించి అక్కడక్కడ చిన్న బల్బులు శరీరమంత పెట్టుకొని చేతితో వైర్లను కలుపుతూ బల్బులను వెలిగిస్తారు. ఆ వెలుగులు చూసిన జానపదలు ఎంతో సంభ్రమాశ్చర్యాలకు గురవుతారు. ఈ విషయాన్ని నేను చిన్నతనంలో చూసిన వీధి వీధినాటకం ద్వారా గుర్తు చేసుకుంటున్నాను.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**నటన-భాష** : రంగస్థలం మూడు వైపులా ప్రేక్షకులకు కనిపించే విధంగా ఏర్పాటు చేస్తారు. ప్రతి పాత్రధారుడు మూడు పక్కలకు గుండ్రంగా తిరుగుతూ అభినయిస్తారు. ప్రధాన పాత్రధారి ముఖ్యపాత్ర ధరించగా మిగిలిన వారు వంతలు పాడుతుంటారు. పాత్రధారి తన అభినయంతో నాట్యం చేస్తూ ప్రేక్షకులను ఆనందంలో ముంచేత్తుతాడు. స్త్రీ పాత్రధారులు నాట్యం చేస్తు నటిస్తారు. రాజ వేషాలు ఉదా. నరసింహ స్వామి పాత్రధారిని తీసుకుంటే ఠీవిగా చేతులు తిప్పుతూ రౌద్ర రూపంలో అడుగులు వేస్తూ, కళ్ళు పెద్దవిగా చేసి అభినయం చేస్తాడు. సాధారణంగా అన్ని నాటక బృందాల్లోనూ ఒకే పాత్రను పోషించే పాత్రధారులు ఇద్దరు ఉంటారు. చెంచులక్ష్మి నాటకం పరిశీలిస్తే నరసింహస్వామి పాత్ర ఇద్దరు పోషిస్తారు. మొదటి వారిని 'సందకాడ నరసింహుడు' రెండోవారిని 'తెల్లవారుజాము నరసింహుడు' అని అంటారు. యానాది వీధినాటకాలకు ఇతర కులాల వారు వేసే నాటకాలకు భేదం ఉంటుంది. ఇతరుల నాటకాలలో భరతుని నాట్యశాస్త్ర సంప్రదాయాన్ని కొనసాగించే జానపదుల సంభాషణ ఉంటుంది. వీధినాటక ప్రదర్శనకు గురువు దగ్గర శిక్షణ అవసరం. యానాదుల వీధినాటకమంతా వారి యాసలోనే ఉంటుంది. కాకపోతే అనుభవం సందర్భాలను బట్టి కొన్ని తన తండ్రి పెళ్లి చేసుకోవడం వల్ల ఆమెను తల్లిగా భావించి దూరంగా ఉంటాడు. కానీ ఈ విషయం తెలుసుకున్న చిత్రాంగి దగ్గరావడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటుంది. ఆ సందర్భంలో వీరి సంభాషణ ఈ విధంగా ఉంటుంది.

**చిత్రాంగి**: తరుణము కాదురా వాయువరసలు
తరచునేల ఇటు రారా
కరుణ తోడ నను కలిసిమెలిసి
రతి కరువు దీర్చిపోరా

**సారంగధరుడు**:
కరువు దీర్చమని పలుకగ తరహా
కాదు జననీ ఇక ఇనవే
సంశయమేల నా జనకుడు
విన్నా చంపివేయున్...

పై సంభాషణలో జానపదుల భాష వ్యక్తమవుతుంది. ఇక్కడ జానపదుల యానాదులు కాకుండా ఇతరులు ప్రదర్శించే నాటకాలలో శిష్ట సాంప్రదాయానికి సంబంధించినవి కాబట్టి వాటిలో ముఖ్యంగా కందార్థాలు, ద్విపదలు, సీస మాలికలు, పాటలు, కీర్తనలు మొదలైన వారు ఉంటాయి. దోహార పంచ చామరములు, శ్లోకాలు, మత్తకోకిలలు, ఉత్పలమాల, గీత పద్యాలు, సీస పద్యాలు ఉంటాయి. కనుక వీధి నాటకం రకరకాల బాణీల సమ్మేళనమవుతుంది. అయితే పాడే వ్యక్తులను బట్టి భాష మారుతుంది. పాండిత్యం గల వ్యక్తులు పాత్రధారులైతే భాషా స్పష్టంగా ఉంటుంది. లేకపోతే జానపదుల భాషలోనే నడపగల సామర్థ్యం కళాకారులు కలిగి ఉంటారు. ఈవిధంగా వీధినాటకం నవరసాల మేళవింపుగా ఉంటుంది.

**వీధి నాటక ప్రదర్శన ప్రారంభం**: వీధినాటకంలోని పాత్రధారులు రాత్రి ఎనిమిది గంటలకల్లా ఆశ్రితగృహంలో తమ భోజన కార్యక్రమాలు పూర్తి చేసుకుని నాటకసామాగ్రితో రంగస్థలం వద్దకు వస్తారు. వారి వేషధారణ పూర్తవుతుండగా ప్రేక్షకుల గొడవ ఎక్కువతుంది. ఆలస్యం అయితే ముందుగా హాస్యగాడితో పాటు నాటకం చివరన వచ్చే పాత్రధారులు అందరూ రంగస్థలం మీద కూర్చొని వివిధ వాయిద్యాల సహాయంతో దేవుని కీర్తనలు పాడుతూ ప్రేక్షకులను ఆనందపరుస్తారు. వీరు పాడే దేవుని కీర్తనలు...

**గణపతి ప్రార్థన**:
దయ గనుమా గణపతి
దరిచేరితి........ //దయ//

**సరస్వతి ప్రార్థన**:
వందనమమ్మా సరస్వతి సదయమతి
అందంబుగా నీ పాదార విందములకు
స్మరణ చేయుచు
గంధంల నను మరువ బోకుము
దశకల్ప వల్లి వందనవమ్మ సరస్వతి

**శ్రీరామ ప్రార్థన**:
రామ రాగవ రాజీవ లోచన
కామిత ఫ్లూయిడ్

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

నీ నామములు దలచద రామా..

కీర్తనలతో తమ ఇష్ట దైవ స్తుతి చేస్తూనే తమకు విద్యా ధారబోసిన గరువులను కీర్తనలు రాసిన కవుల తలచుకుంటూ ప్రార్ధన చేసుకునేవారు. ఇలా పలు పాటలతో రంగస్థలం ఉండగా రావాల్సిన గ్రామ పెద్దలు వచ్చేవరకు నాటకాన్ని ఆపుతారు. ఈ సందర్భంలో 'రెడ్డి వచ్చినాడు మొదలేటండి' అనే సామెత పుట్టి ఉండవచ్చు. కొద్ది నిమిషాల్లో నాటకం పాత్రధారుల ప్రార్ధనాగీతాలతో ప్రారంభమవుతుంది.

**పాత్రల ప్రవేశం**: వీధినాటక ప్రదర్శన ప్రారంభంలో మొట్టమొదటి ప్రవేశించే పాత్ర సూత్రధారుడు. ఈ పాత్ర జరగబోవు కథ, వేషల విశేషాలు తెలియజేస్తుంది. ఇతడు నాటకం యొక్క లక్షణాలను దాన్ని స్వరూప స్వభావాలను తెలియజేస్తాడు. రంగస్థలం మీద వోస్తూ పాట పాడుతూ గుండ్రంగా తిరుగుతూ ప్రేక్షకులకు తన గురించి తాను చెప్పుకుంటాడు. 'బయలుదేరను సభకు సూత్రధారుడి'గా అనే పాట పాడుతూ వస్తాడు. తర్వాత వచ్చే హాస్యగానితో సంభాషిస్తాడు. ఆ సంభాషణ ఈ విధంగా ఉంటుంది.

హాస్యగాడుస్వామి మీరు ఎవరు:? ఇక్కడికి వచ్చి ఏదేదో అంటున్నారు ఇంతకు మీ పేరు ఏమిటి చెప్పండి . !.స్వామీ

సూత్రధారుడు :నా పేరు 'సూత్రధారి' అని 'పాత్రధారి' అని 'నేత్రధారి' అని పలు పేర్లుతో పిలుస్తుంటారు.

హాస్యగాడు :స్వామి మేమందరం ఒక్కొక్క పేరు పెట్టుకున్నాము!మీకు ఒక పేరు సరిపోదా .

సూత్రధారుడు :అలా కాదు సూత్రధారి అంటే నాటకం మనకు సూత్రం తెలియజేస్తాను కాబట్టి సూత్రధారి . అని, ఏ ఏ పాత్రలు ప్రవేశించబోతున్నాయో తెలియజేస్తాను కాబట్టి పాత్రధారని, జరుగుతున్నది చూస్తూ గమనిస్తూంటాను కాబట్టి నేత్రధారి అని అంటారు.

ఈ విధంగా నాటకం గురించి అప్పటి సామాజిక స్థితిగతులను గురించి ఊరి పెద్దలను గురించి చెప్పి ప్రధాన పాత్రలు వచ్చేవరకు నాటకాలు అంశాలను చెప్పి నడిపిస్తూ ఉంటాడు. ఆ సంభాషణాంత ప్రేక్షకులకు నవ్వులు తెప్పిస్తుంది. వీధి నాటకం చూసేవారు సగం మంది హాస్యం కోసమే వస్తారను టలో సందేహం లేదు. సూత్రధారణ పాత్ర అన్ని నాటకాలలో ఒకే విధంగా ఉంటుంది. మిగతాపాత్రల సందర్భాన్ని బట్టి వస్తు ఉంటారు. ఆ నాటక ప్రదర్శన జరుగుతూ కారణమైన వ్యక్తులకు సహాయ సహకారాలు అందించిన

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తాడు. ఉదాహరణకు చెంచులక్ష్మి నాటకంలో నరసింహస్వామి పాత్రధారి ప్రవేశం పాట ద్వారా జరుగుతుంది.

'దేవదేవుడు వచ్చెను ముద్దుల
నరసింహ దేవుడు వచ్చెను
శ్రీ నరసింహుడు శ్రీలక్ష్మితో
కూడి మానవులను
బ్రోచు మంధార ధీరుడు' //దేవదేవుడు//

పై విధంగా రాజు పాత్రలు అన్నీ నాటకాల్లోనూ తమ పాత్రను పరిచయం చేసుకుంటూ వస్తాయి. అయితే కొన్ని నాటకాలలో ప్రముఖ పాత్రలు ఒకేసారి ప్రవేశిస్తారు. కొన్ని పాత్రలు జనంలో నుండి కూడా ప్రవేశిస్తాయి. ఉదా. చెంచులక్ష్మి నాటకంలో ఎరుకుల సింగి, సింగడు, లంకా దహనంలో లంకిని ఇంకా అనేక పాత్రలు ప్రవేశం జనం మధ్య నుండి ప్రవేశిస్తాయి. ఈ పాత్రధారులు ముందుగానే వేషధారణ పూర్తి చేసుకొని జనం మధ్య ఉండి నాటక సందర్భానుసారంగా రంగస్థలం మీదకు వస్తూ ఉంటారు. ఈ రకంగా వీరికి ప్రజలకు అంత అంతరం ఉండదు. దీంతో జానపదులు ఆశ్చర్యచకుతులవుతూ ఆనందాన్ని పొందుతూ ఉంటారు.

**హాస్యగాడి పాత్ర**: హాస్యగాడు వీధి నాటకం ముఖ్య కర్త. నాటకంలోని అన్ని పాత్రలు తెలిసినవాడు. కొన్ని పాత్రలు తమ సంభాషణ మరిచిపోయిన అవి వారికి అందిస్తూ వారి ఇతర రకమైన అనేక విషయంలో తగిన సహాయ అందిస్తూ సందర్భానుసారంగా సమర్థించుకొని పోగలిగినవాడు. నాటకాన్ని ఒక రూపం తీసుకురాగాలను సమర్థుడు.శ్లోకాలు, కందార్థాలు,ద్విపదలు, పద్యాలు మొదలైనవి జానపదులకు అర్థం కావు. కనుక వారి భాషలో పాత్రధారులతో సంభాషణ మొదలుపెట్టి అసలు విషయం ప్రజలకు అర్థవంతం చేపిస్తాడు. రాజు పాత్రకు సహాయకంగా స్త్రీ పాత్రలు వచ్చినప్పుడు తన కండువా తీసుకొని తాను పయట లాగా కప్పుకుని స్త్రీలాగా మాట్లాడతాడు. నాటకం మధ్యలో వచ్చే చిన్న చిన్న పాత్రలు కూడా పోషిస్తూ ఉంటాడు. హాస్యం చెబుతూనే వంతలుపాడుతూ తాళాలు వాయిస్తూ ఉంటాడు. నాటకంలో కొంత సమయం అంతరాయం కలిగినప్పటికప్పుడు ఏదో ఒక సొంత కథ కల్పితం చేసుకుని జనులను ఆనందంలో

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

ముంచేత్తుతాడు. పాత్రలను విమర్శిస్తున్నట్లే ఉండి నాటకానికి సంధి చేకూర్చుతాడు. కొన్నిసార్లు ప్రేక్షకుల వైపు మాట్లాడి కథను రమ్యంగా నడుపుతాడు.

నాటకం మొదలుపెట్టిన దగ్గర నుండి పూర్తయ్యే వరకు ఇతను చేసే కృషి కృషి అనన్య సామాన్య. నాటకాలపై పూర్తి అవగాహన ఉన్నవారు మాత్రమే హాస్యగాడిగా రాణిస్తారు. వీధినాటకాల్లోని హాస్యగాడి పాత్రకు ప్రముఖ స్థానం ఉందని చెప్పవచ్చు.

**వీధినాటక స్వరూప స్వభావాలు**: జానపద రూపకాలలో వీధినాటకం రమ్యమైనది. వివిధ లలిత కళల సహకారంతో ప్రేక్షకులకు కనుల విందుగా, వీనులవిందుగా ప్రదర్శించబడేవి వీధినాటకాలు. వీధినాటకం ఆధునిక కళారూపాలు తాకిడికి తట్టుకోలేక మరుగున పడిపోయాయి. దీని స్వరూప స్వభావాలు రెండు రకాలు. అవి 1.లౌకిక ఇతివృత్తాలు 2. పారమార్థిక ఇతివృత్తాలు వీధినాటకంలో ఒక పాటను ఒకే రకంగా పాడడం జరగదు. పాత్రధారులు బట్టి వీరు ప్రదర్శించే నాటకంలో అనేక మార్పులు,చేర్పులు చోటుచేసుకుంటాయి. వీధినాటకం రాత్రి 10 గంటలకు మొదలై తెల్లవారుజామున వరకు ఆడతారు. కొన్ని నాటకాలను రెండు, మూడు రోజులు ప్రదర్శించడం జరుగుతుంది. ఉదాహరణకు 'నల చరిత్ర' కథను 1. నలుని దగ్గరకు హంస రావటం 2. జూదం ఆడి ఓడిపోవడం 3.స్వయంవరం జరగడం అనే మూడు భాగాలను మూడు రాత్రులు ఆడతారు.

నాటకం మొదట చివరన ప్రార్థన గీతాలు ఉంటాయి. ఈ నాటకం గేయం, సంగీతం, నృత్యం, అభినయం హావ భావాల సమాహార కళ. ఈ నాటకంలో పన్నెండు నుండి పదిహేను వరకు పాత్రధారులు ఉంటారు. ఒక్కొక్క పాత్రధారుకి అన్ని విషయాలు నాటకానికి సంబంధించి తెలిసి ఉంటాయి. రకరకాల వేషాలు ధరిస్తూ ఉంటారు. ఇవి పౌరాణిక వీధి నాటకాలు కాబట్టి పాత్రలు దేవత సంబంధమై ఉంటాయి. నరసింహని వంటి దేవతామూర్తులు అదుపు చేయుట చాలా కష్టంగా ఉండేది. నరసింహస్వామి ద్విపదలో పద్యం పాడితే ముందు కూర్చున్న వారికి ఒళ్ళు గగురుపాటు వచ్చి చివరకు పూనకం కూడా వస్తుంది. ఆ సమయంలో నరసింహస్వామి ఉగ్రరూపం తగ్గించుటకు కోడిని గాని గొర్రెను గాని బలిస్తారు. నాటకాలన్ని మంచి, చేడుల మధ్య ఘర్షణ అంశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నాటక సమయంలో నటులు జనుల మధ్యుండి నుండి తమ పాత్ర సమయం ముగిసిన తరువాత మరలా ఆ జనులలోనే కూర్చొని తమ అలవాట్లు చుట్ట, బీడి కాలుస్తారు. ఇలా వీధినాటకం అనేక విచిత్ర సంఘటనల సమాహారం. ఉదా. కీచకవధ

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

నాటకంలో భీముడు బల్లవుడు వేషంలో ద్రౌపది సైరంది వేషంలో భీముడికి తన బాధను చెబుతూ "ఇటు చూడు భీమా నా చేతులు పరగ గంధం తీసి పద్మాక్షి బూసి" అని ఆమె పాడుతుంటే వంతలతో పాటు భీముడు కూడ వంత పాడతాడు. ఆ దృశ్యం చూస్తే నవ్వు ఆగదు. కానీ రసానందంలో ఉన్న సహృదయులైన జానపద ప్రేక్షకులకు ఇదేమి పట్టదు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అంశాలు ఉంటాయి. నాటకంలో ఎన్ని లోపాలున్న ప్రేక్షకులకు సందేశాన్ని గ్రహించే తత్వమే గాని తప్పులు వెతుకుతత్వం కనిపించదు. మంచి సందేశాన్ని గ్రహించే తత్వమే ఆనాటి సమాజంలో ఉందని చెప్పవచ్చు. నేటి మానవుడి కన్నా ఆనాటి మానవుడే రసస్పందన లో ఒక మెట్టు పైన ఉన్నట్లు చెప్పవచ్చు.

**నాటక ముగింపు**: నాటకం అయిన తర్వాత పాత్రధారులు అందరూ రంగస్థలం మీదకు వచ్చి ముగింపు కీర్తనలు పాడుతారు. వీటిసే మంగళహారతులు అంటారు. వీధి నాటకాల్లో కింది కీర్తనలు ఎక్కువగా పాడుతుంటారు.

'నీ నామ రూపమునకు
నిత్య జయ మంగళం
ప్రహ్లాద నారదాది భక్తులు పాడుచుండ
నీ నామ రూపమునకు
నిత్య జయమంగళం'

బ్రహ్మంగారి నాటకంలో పాటిబండ్ల సుందర్రావు రాసిన పాట
'అండ పిండాండ బ్రహ్మాండమంతటి నీవే
అఖండ స్వరూపిణి కడల నడుము కుండాలి
తరమందు కుదురుగా నిలిచిన
మార్తాండూడపై నిలువ తారక
బ్రహ్మ మంగళం మంగళం సద్గురు
వీరమంగళం మంగళం'

ఈ పాటలో వీధి నాటక కళాకారులందరూ వారి గురువులకు, గ్రామ పెద్దలకు, తమ ఇష్ట దైవములకు నమస్కరిస్తూ నాటకాన్ని ముగిస్తారు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**ముగింపు:** గతంలో వైభవంగా వెలిగిన వీధి నాటకం నేడు ఆదరించే వారు లేక వెలవలబోతుంది. ఆనాటి ప్రజలు వీధినాటకం, తోలుబొమ్మలాట, బుర్రకథల ద్వారా వినోదం పొందేవారు. కానీ నేటి ఆధునిక యుగంలో వినోదం సినిమా, టీవీ ద్వారా సెల్ ఫోను ద్వారా పొందుతున్నారు. నిజంగా చెప్పాలంటే సినిమా జానపద కళాకారులను రోడ్డున పడేసింది. కొంతలో కొంత అప్పుడప్పుడు టీవీ రంగ ప్రవేట్ ఛానల్స్ పుణ్యమా అని కొంతమంది కళాకారులు బతుకుతున్నారు. వీధినాటకం సంగీత,నృత్య,అభినయ సమహారకళ అని ముందే చెప్పుకున్నాం. వీధినాటకాన్ని ఆడుట అంత సులభమైన విషయం కాదు. దీనికి ముందు ఎంతో నేర్పు అవసరం. నవరసాలను పోషించి చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవారు వరకు మెప్పించి ఒప్పించాలి. అందుకు ఎంతో నేర్పు ఓర్పు సమయస్ఫూర్తి అవసరం. మీరు ముఖ్యంగా హాస్యానికి పెద్ద పీఠ వేశారు. తర్వాత కరుణ, శృంగార, వీరములను చెప్పుకోవచ్చు. ఈ ప్రధానంగా మాలదాసులు, యానాదులు ఆడేవారు. ఆంధ్ర తీర ప్రాంతంలో నేటికీ ఇది సజీవంగా ఉందని చెప్పటానికి వీలు లేదు. మన జానపద వారసత్వకళ అయిన వీధినాటకాన్ని ముందుతరాలకు సజీవంగా అందించవలసిన బాధ్యత మనందరి పై ఉంది.

**ఆధారగ్రంథాలు**:

1 రామరాజు. బి : 1978, తెలుగు జానపద గేయ సాహిత్యం,నేషనల్ బుక్ ట్రస్ట్

2.దామోదర రావు : 2001జానపద విజ్ఞానం-పరిశోదన.

3 .రాధాకృష్ణమూర్తి, మిక్కిలినేని: తెలుగు జానపద కళారూపాలు,తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్.

4. సుందరం, ఆర్.వి. ఎస్: జానపద సాహిత్యం, యువభారతి సాహితీ సంస్కృతిక సంస్థ, సికింద్రాబాద్